100315

No. of Printed Pages : 4

# GS-129

II Semester B.A./B.Sc./B.Com./B.B.A./B.C.A./B.H.M./B.Sc. (FAD) Examination, May/June 2019

**LANGUAGE TELUGU-II**
**CLASSICAL POETRY, PROSE AND GRAMMAR**

(F+R) (CBCS) (2014-15 & Onwards)

Time : 3 Hours — Max. Marks : 70

***Instructions : All** questions are compulsory.*

**I.** ఈ క్రింది ప్రశ్నలకు **సరియైన** సమాధానాలు వ్రాయండి : **10x1=10**

**1.** అల్లసాని పెద్దనకు ఉన్న బిరుదము :

(a) కవిదిగ్గజ (b) ఆంధ్రకవితా పితామహుడు

(c) కవిసార్వభౌముడు (d) కళాప్రపూర్ణ

**2.** పోతన కాలము ఏది ?

(a) 16వ శతాబ్దము (b) 14వ శతాబ్దము

(c) 15వ శతాబ్దము (d) 17వ శతాబ్దము

**3.** ఉత్తర రామాయణ గ్రంథకర్త :

(a) పోతన (b) ధూర్జటి

(c) అల్లసాని పెద్దన (d) కంకంటి పాపరాజు

**4.** నత్కీరునకు ఎవరి అనుగ్రహం వలన కైలాస పర్వత దర్శనము జరిగినది ?

(a) వినాయకుడు (b) పార్వతీదేవి

(c) శివుడు (d) సుబ్రహ్మణ్యస్వామి

**5.** త్యాగయ్య తండ్రి పేరు :

(a) రామబ్రహ్మం (b) సుబ్బరామ దీక్షితులు

(c) గిరిరాజబ్రహ్మం (d) శొంఠి వెంకటరమణయ్య

**6.** 'మాఊళ్ళో రావిచెట్టు' పాఠ్యభాగం రచయిత :

(a) మల్లంపల్లి సోమశేఖర శర్మ (b) జి.వి. కృష్ణారావు

(c) కొత్త సత్యనారాయణ చౌదరి (d) దేవులపల్లి కృష్ణశాస్త్రి

**P.T.O.**

7. 'సహజ పాండిత్య' బిరుదాంకితుడు :

(a) పోతన (b) పెద్దన

(c) ధూర్జటి (d) నన్నయ

8. నన్నయ్య–చిన్నయ్యలు పాఠ్యభాగ రచయిత :

(a) దేవులపల్లి కృష్ణశాస్త్రి (b) రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ

(c) క్రొత్త సత్యనారాయణ చౌదరి (d) మల్లంపల్లి సోమశేఖర శర్మ

9. రాయలవారు "స్తుతిమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేలగల్గె నీయతులిత మాధురీ మహిమ" అని ఎవరిని ప్రశంసించారు ?

(a) అల్లసాని పెద్దన (b) ధూర్జటి

(c) తెనాలి రామలింగడు (d) భట్టుమూర్తి

10. రెడ్డి యుగము పాఠ్యభాగ రచయిత :

(a) మల్లంపల్లి సోమశేఖర శర్మ (b) రాళ్లపల్లి అనంత కృష్ణశర్మ

(c) కృష్ణశాస్త్రి (d) గురజాడ

**II.** ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి : **3x4=12**

1. గలఁడు కలండనెడువాడు గలఁడో లేఁడో ?
2. వెఙ్జఁదనమేల యని మది లజ్జవొడమి.
3. నినునమ్మి పౌరుష గర్వము బోనాడుకొంటి గడపట సభలోన్ ?
4. ఏమి యాసగొని కాయము నిల్పుదుఁ దెట్ట లక్ష్మణా ?
5. వినఁడే చూడఁడె తలఁపఁడే వేగరాఁడె.

**III.** ఈ క్రింది ప్రశ్నలలో పద్యభాగమునుండి ఒకదానికి గద్యభాగమునుండి ఒకదానికి సమాధానం వ్రాయండి : **2x8=16**

### పద్యభాగం

1. గజేంద్ర మోక్షము పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.
2. బ్రహ్మమిత్రుడు ఇందీవరాక్షుని శపించిన విధము వివరించండి.

### గద్యభాగము

3. నన్నయ తెలుగు సాహిత్యమునకు చేసిన సేవను వివరించండి.
4. త్యాగయ్య గారి 'భక్తి, కవిత్వం, గానం' ఎటువంటివో (గురించి ) వివరించండి.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో పద్యభాగమునుండి రెండింటికి, గద్యభాగము నుండి రెండింటికి సంక్షిప్త సమాధానాలు వ్రాయండి : **4x3=12**

### పద్యభాగము

1. మొసలి బారి పడిన గజేంద్రుడు శ్రీహరిని ప్రార్థించిన (శరణు వేడిన) విధము వ్రాయండి.
2. నత్కీరుని శివుడు శపించిన విధము వ్రాయండి.
3. సీత దు:ఖించిన విధము వివరించండి.

### గద్యభాగము

4. రావిచెట్టు గొప్పదనాన్ని కృష్ణశాస్త్రి వివరించిన విధము వివరించండి.
5. చిన్నయసూరి తెలుగు సాహిత్యానికి చేసిన సేవ వివరించండి.
6. రెడ్డి రాజులు కాలంనాటి ఆంధ్రవాఙ్మయమును గురించి వివరించండి.

**V.** ఈ క్రింది పద్యములలో ఒకదానికి భావము వ్రాయండి : **1x5=5**

1. సిరికిం జెప్పడు శంఖచక్రయుగముం జేదోయి సంధింపడే
   పరివారంబును జీరఁడభ్రగపతిం బన్నింపఁ డాకర్ణికాం
   తర ధమ్మిల్లముఁ జక్కనొత్తడు వివాద ప్రోత్థిత శ్రీకుచో
   పరిచేలాంచలమైన వీడఁడు గజప్రాణావనోత్సాహియై

2. ఇంతకుఁ బూనివచ్చి, వచియింపక పోదునె, విన్ముతల్లి! దు
   శ్చింతలు 'దైత్యుచేఁబడిన సీతను గ్రమ్మఱ నేలుచున్నవాఁ
   డెంత విమోహిరాముఁడని యెగ్గులు పల్కిన, నాలకించి భూ
   కాంతుడు నిందజెంది, గానలలోపలడించి రమ్మనెన్

VI. ఈ క్రింది వానిలో మూడింటికి వ్యాకరణ కార్యములు వ్రాయండి : 3x3=9

1. (a) సుగుణోత్తమ

(b) భద్రాత్మకా

(c) విన్నయది

(d) అన్నగరము

(e) భాగ్యమింతె

2. ఈ క్రింది పద్యపాదమునకు గణవిభజన చేసి యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెల్పండి : 1x3=3

జనకజమోము దీనతయెసంగ గనుంగొని, చా రెలుంగుతో

3. ఈ క్రింది పద్యమునందలి అలంకారాన్ని గుర్తించండి (వివరించండి) : 1x3=3

విశ్వకరు విశ్వదూరుని

విశ్వాత్ముని విశ్వవేద్యు విశ్వు నవిశ్వున్

శాశ్వతనజు బ్రహ్మప్రభు

నీశ్వరునిం బరమపురుషనే సేవింతున్

- o O o -